REG.No.M.2185 REG.No.N.45

The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కను

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౫ { ప్రమోదూతనామ సంవత్సర భాద్రపద శు॥ ౧౪ శనివారము 6-9-30 { సంచిక 33

స్త్రీల ధర్మము

స్త్రీలు వేదమును చదువవలయును
ఇప్పుడు సాంఘిక విప్లవమే అవసరము

మహాముని కావ్యకంఠ గణపతి శాస్త్రి గారు శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయము 30 జయంత్యుత్సవ సందర్భమున "స్త్రీ విద్య గూర్చి" గంభీరోపన్యాసము గావించిరి. దాని సంగ్రహము క్రింద పొందుపరచబడినది:—

ఆదికాలములో స్త్రీ పురుషులు సమానముగా చదువు కొనుచుండెడివారు ఋగ్వేద మంత్రములలోను ఉపనిషత్తులలోను స్త్రీలు వేదాధ్యయనము చేసినటుల నిదర్శనము లున్నవి. ఏకారణముచేతనో గాని మన దురదృష్టవశమున ఈ మధ్యకాలములో వారు విద్యాగంధము లేనివారైరి. ఇటీవలనే మరలవారి విద్యాభ్యాస ప్రయత్నములు జరుగుచున్నవి. నా యభిప్రాయములో స్త్రీలు మతవిద్య నేర్వవలయును, పురుషులు తమ విద్యను చదివి పరభాషల వెంబడి పరుగెత్తుచుండ, విద్యలేకపోయినను మన హిందూమతమును స్త్రీలే కాపాడుచున్నారు, బయట ఎన్ని వేషములు వేసినను ఇంటికి వచ్చినతోడనే తమ తల్లులకును భార్యలకును భయపడి మత సాంప్రదాయము ప్రకారము అనుసరించుచుండుట మనము చూచుచున్నాము. ప్రాచీన కాలమున విద్య చెప్పుట యనిన వేదమును చెప్పుట యని యర్థము. ఈ విషయములో వైదిక వాఙ్మయ గ్రంథముల నుంచవలెను. క్రైస్తవులకు [illegible] మహమ్మదీయుల [illegible] యెటులనో హిందువులకు వేదములు. ఇప్పుడు చాలమంది వచనము చదువనేర్చిన తోడనే వేద పండితులమని భ్రమించుచున్నారు, కాని వాని యర్థమునువారు చక్కగా గ్రహించలేకున్నారు. వైదిక విజ్ఞానము ఇప్పుడు నశించినదనియే చెప్పవచ్చును. ఇతర మతములచే [illegible] లేకపోవుచే. స్త్రీలకే ఎంత తొందరగా మనము వేదము నేర్పించిన అంత తొందరగా మన దేశము మతము బాగుపడగలదని నా యభిప్రాయము, స్త్రీలును శూద్రులును వేదము చదువరాదని పూర్వాచార పరాయణులందరు కొని శూద్రులు వేదము చదువవచ్చునని కొన్ని శాస్త్రములలో వ్రాసియుండగా స్త్రీ లేల చదువరాదో నాకు తెలియదు యజుర్వేదములో నాల్గు జాతులవారును సంస్కారవిధియైనతోడనే వేదాధ్యయన అధికారులగుదురని చెప్పబడియున్నది. కనుక పూర్వము అన్ని జాతులవారును వేదమును చెప్పుకొనుచుండిరి. ఇటీవల శ్రద్ధ లేక దానిని వదలిపెట్టిరి. వెనుక హిందువులందరికి సమాన అధికారము ఉండెడిది. ఇప్పటికి బ్రాహ్మణుడు తాను వేదమును చదువడు. ఇతరులను చదువనీయడు. నాకు స్త్రీల మీద చాల యభిమానము పూర్వకాలమందు ఒక [illegible] ఉపనయనమయ్యెడిది తరువాత విద్య నేర్పుటలో వారు చాల కాలము గడిపెడువారు. ఎనిమిదవఏట ఉపనయనమైనతోడనే పురుషుడెటుల వేదమును చదువుట కర్హుడగుచున్నాడో అటులనే వేదమును చదువునధికార మిచ్చుటకు స్త్రీకి ఎనిమిదవ ఏట వివాహ సంస్కారములు జరుపబడుచుండెడివి, వివాహ సంస్కారమే స్త్రీలకు ఉపనయనము కనుక అప్పటినుండియు వారికి తమపతులకు వేదమును నేర్పుచుండిరి. కనుక నా యభిప్రాయములో సంస్కారము లేకయే వేదము సక్రమముగా జరుగదు కనుక ఉపనయనమునకు సమిధాసంస్కార మనుడు స్త్రీకి ఎనిమిదవ ఏట చేసి వేదమును నేర్పించుట మంచిది. స్త్రీకి ఎంతభక్తి యున్నదో పురుషునికి అంతలేదు కనుక వేదాధ్యయనమేమి యోగాభ్యాసమేమి వారికి తొందరగా వచ్చును. రామాయణములో సీత సంధ్యావందనము చేసినటులయున్నది భర్త చేసిన పుణ్యములో సగము భార్యకు వచ్చునని చెప్పుదురు స్త్రీని [illegible] నుంచుకొనుటకు పురుషుడు [illegible] పన్నినాడు ఈ క్రియలు మనస్సుకు సంబంధించునవి కనుక డబ్బునకై విభాగించుటకు వీలులేదు, కనుక ఎవరి క్రియలు వారే చేసికొనుచు పతివ్రత పవిత్రత నార్జించుట మంచిది. అప్పుడే దేశాభివృద్ధి కాగలదు ఇప్పుడు పురుషులు స్త్రీలను [illegible] పెట్టినటుగా [illegible] గించుట కావలసివచ్చినపుడు దానిని వారినుండి లాగికొను చున్నారు. కనుక ద్రవ్యాకాంక్షచే పురుషుడు స్త్రీని మోసగించుచున్నాడు. వేదములకు తమ ఇష్టము వచ్చినటుల అర్థముల కల్పించినది [illegible] పండితులు. [illegible] చాళుక్య రాజుల [illegible] విజ్ఞానేశ్వరుడు, బుక్క రాయల [illegible] సాయణాచార్యులు, యాదవుల [illegible] హేమాద్రి. కనుక మన కిప్పుడు సాంఘిక విప్లవము కావలసియున్నది. రాజకీయవిప్లవముకన్న ఇదియే ముఖ్యతరమని నేను నమ్ముచున్నాను.

ఆంగ్లేయ వాఙ్మయమువలన మనస్సున [illegible] బానిసత్వము (Slavish mentality) వచ్చుచున్నది. కనుక [illegible] చేయునగా— స్త్రీలారా? గ్రంథాలయము లేర్పడవలయును. వేదమును చదువవలయును అప్పుడే మీయందు భక్తి మెండై దేశోపకారమును చేయుదురు. ఉన్నతాశయములుగల సంతానమును గనియెదరు మరల నవ హిందూ జాగృతి రాగలదు.)

సంస్థాన ప్రజా మహాసభ

బాధ్యతాయుత ప్రభుత్వమును గూర్చియు భారత దేశమునకు డొమినియన్ పాలనాపద్ధతి గూర్చియు తీర్మానింపబడుట.

బెంగుళూరు నగరమున [illegible] సోమవారము నాడు [illegible] గంటలకు అధ్యక్షులగు [illegible] ప్రారంభమయ్యెను. [illegible] బాధ్యతాయుత ప్రభుత్వము [illegible] సంస్థానములలో నెలకొల్పుటగూర్చి మూడుగంటలవరకు చర్చ జరిగినది, [illegible] అనుమతించి [illegible] సభ [illegible] కాని మరల వచ్చి [illegible]

అనంతరము [illegible] బాధ్యతాయుత ప్రభుత్వము సంస్థానములలో నెలకొల్పవలయుననియు ఒక సంస్థానమునందు [illegible] నెలకొల్పుటకు ప్రయత్నించవలయుననియు తీర్మానమును [illegible] ప్రతిపాదించిరి. [illegible] సత్యమూర్తి గారు బలపరచిరి. [illegible] వెంకటరంగం అయ్యంగారు [illegible] వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వము నెలకొల్పవల [illegible] అయ్యంగారుగారు [illegible] సవరణను [illegible] కోరిరి, సుబ్రహ్మణ్య అయ్యరుగారు [illegible] విన్నవించిరి ఉప [illegible] ఒక [illegible] మనము [illegible] తెలిపి [illegible] చేసిరి. [illegible] అంగీకరించిరి. అంత ఒకసవరణ [illegible] ఆమోదింపబడెను. తరువాత అధ్యక్షుడు బాధ్యతాయుత ప్రభుత్వమును [illegible] నివేదించిరి అసలు తీర్మాన [illegible] ఆమోదింపబడెను.

భారతదేశమునకు [illegible] సంస్థానములతో సహా డొమినియన్ పాలనా పద్ధతి [illegible] మహాసభ వారి విజ్ఞప్తి

(మూడవ పేజి చూడుడు)

మానగర చందాదారులకు

హైద్రాబాదు, సికింద్రాబాదు చందాదారులు ఇంతవరకు బాకీయున్న చందాలు చెల్లించలేదు. కాన బాకీయున్న చందా ధనము మా యుద్యోగికేకాని, మా కార్యాలయమునందేకాని వారమురోజులలో చెల్లించ ప్రార్థితులు.

మేనేజరు

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

హెడ్ ఆఫీసు:—బొంబాయి ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు:—హైద్రాబాదు, సికింద్రాబాదు

కర్రెంటు డిపాజిట్స్.—లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీ రొక్కముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు వింత్తయి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచుకొనవచ్చును. సేవింగు బ్యాంకు డిపాజిట్స్:—

లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలీ రొక్కముల యందునుఉండును. వడ్డీ నూటికి సంవత్సరమునకు ౩|౹ రూప్యములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సం॥నకు నూటికి 4 రూ. వడ్డీ ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్సెడ్ షారు డిపాజిట్స్.—

నిలువ పెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతికాలమునకైనను నుంచునట్టివైనను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాబతులు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును

లోన్సు, ఓవర్ డ్రాఫ్ట్స్, క్యాష్ క్రెడిట్లు:

తగిన జమానతు మీాద అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును

స్టర్లింగ్ డ్రాఫ్ట్స్, టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్స్: నేరుగా హైద్రాబాదు నుండి యిష్యూ చేయబడును. బంగారుకడ్డీలు. 10 తులములు లేక 5 తులముల బరువు కలవియు చక్రవర్తి గారి ముద్రలు గలవి అమ్మబడును

సెఫ డిపాజిట్ ముద్ర వేసిన పంపిన పైకమును జమానతులును జాగ్రత్తగానుంచుట కొరకు ఒప్పుకొనబడును. వాని మీాద వడ్డీ రాబట్టబడును. ప్రతి విధమైన బ్యాంకు కార్యము జరుప బడును

ఆయుర్వేద ఔషధములు ఖద్దరు వస్త్రములు

మావద్ద హిందూ దేశమునందును, విదేశములందు సుప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద ఫార్మసీల శాస్త్రీయ ఔషధములు, శుద్ధ ఖద్దరును సరసమైన ధరలకు విక్రయింప బడును

రోగ వివరములు వ్రాసిపంపినచో అనుభవజ్ఞులగు ఆయుర్వేదరత్న డాక్టరు ఆర్ వి. ఎం. డి. పి. గారి సలహా ప్రకారము మందులు పంపుదుము

విశేషములకు జవాబు కార్డు వ్రాయవలయును, ఔషధములకై ఆర్డరిచ్చువారు కొంత సొమ్ము అడ్వాన్సుగా పంపవలయును.

బి. ఎస్. శెట్టి అండుకో

౧౫౨౦ సూల్తాను బజారు రోడ్డు హైద్రాబాదు (దక్కన్.)

దక్కన్ హెయిర్ ఆయిల్ కంపెనీ హైదరాబాదు

[illegible] తయారుచేయబడినవి

దక్కన్ హెయిర్ ఆయిల్ [illegible] ౧-౪-౦ దక్కన్ [illegible] ౦-౧౨-౦ ఒటో దక్కన్ [illegible] ౧-౪-౦

[illegible]

మా కంపెనీ [illegible]

DECCAN HAIR OIL

మా వద్ద హార్మోనియములు క్యామెరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర వస్తువులు, ఫొటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

బి. జి. చిమల్గీకర్ గౌలిగుడెం పుత్లిబావి హైద్రాబాదు

మీ వ్యాపార మభివృద్ధి పరచుటకును

నిజాం రాష్ట్రము నందలి ప్రతి పల్లెటూరి వారికి

తెలుపుటకును

గోలకొండ పత్రికలో

ప్రకటనలు చేయించుడు. నేడే మా తగ్గింపు ధరలకై వ్రాయుడు.

మీకు సౌఖ్యము కావలెనా?

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషముగ నుండవలెనని కోరుకొనుచుండును నిజముగా సౌఖ్యమును పొందవలెనంటే మనము ఆరోగ్యముగా నుండవలెను ఆట్టి ఆరోగ్యమునకై

ఆతంక నిగ్రహ మాత్రలు

వాడుడు, వేలవేలు ప్రజలుకూడ సౌఖ్యము ననుభవించుచున్నారు. ఒకసారి వాడిచూచినగాని మీకు బోధపడదు. ౩౦ మాత్రలుగల డబ్బీ ౧ కి ౧-౦-౦ వివరములకు ఉచితముగా పంప బడుమా పుస్తకమును చూడుడు

వలయువారు.—

ఆతంక నిగ్రహ ఫార్మసీ

౨౫ బ్రాడ్వే మద్రాసు,

ఏజంటు:—N. పద్మరాజు.

మొజంజాహి మార్కెట్ హైదరాబాదు.

ఆంధ్ర బుక్కు డిపో

గృహలక్ష్మి సచిత్రమాసపత్రిక సం॥చం॥	4_12_0
సమదర్శిని అర్థవారపత్రిక సం॥చందా	5_15_0
,, దిన పత్రిక ,,	17_13_0
ఆంధ్ర వారపత్రిక సం॥ చందా	4_12_0
హిందూలా, ధర్మశాస్త్రము.	7_8_0
నిత్యానుసంధానము టీకాతాత్పర్యము	5_2_0
శైలవరం బాలకౌరతిసమాజ సావిత్రి	1_0_0
ఆత్మకథ మహాత్మా గాంధీగారి జీవితము	1_0_0
ఆంధ్ర భగవద్గీత, ఏ సోమనాథరావుగారి కృతము	1_3_0

మావద్ద సమస్త గ్రంధములును దొరకును పుస్తకములు వి.పి గా పంపగోరువారు సగము పైకము ముందుగ పంపియుండవలెను పుస్తకములకు వ్రాయువారు జవాబు కార్డు వ్రాయవలయును.

నా గారికేశంకరవర్మ అండు కో

566 రెసిడెన్సి, పెద్దగడియారం చౌరస్తా దగ్గర హైదరాబాదు (దక్కన్)

క్రొత్త విత్తనములు

పలు విధములైన కూరగాయల పుష్ప విత్తనము లమ్మబడును మరియు తోటల గురించిసలహా నిచ్చెదము ధరల పట్టిక ఉచితముగా పంపబడును

ఎం ఆర్ సిద్ధరామయ్య ఎఫ్ ఆర్ ఎచ్ ఎస్. (లండన్) తోట వ్యవసాయ నిపుణుడు డి. హాయిపరు హార్టికల్చరల్, ఇనిస్టిట్యూట్ ౧౫౫ రెసిడెన్సీ పెద్దపోలీసు స్టేషన్ వద్ద హైద్రాబాదు దక్కన్

సూరెడస్సెన్సు హెయిరాయిలు

మిక్కిలి శ్రేష్ఠమయిన మనోహరమయిన సువాసనచే మెదడుకు చల్లదనమును కలిగించును మరియు వెంటుకలకు నలుపును మృదుత్వమును కాంతిని కలిగించును సీసా ౧ కి॥ అ. ౧౪

ఓటో సురెదకర్

దేశీయ విదేశీయ అత్తరు లన్నిటికి చక్రవర్తి వివిధములయిన ౨౫ రకముల సువాసనల సమ్మేళనము ప్రతిదినము నవీన సువాసనయందు మనస్సు నోలలాడించును మరియు నాలుగు దినములవరకు సువాసన కలిగించును.

వెల నగముడౌన్సు రు. ౩ పావు ఔన్సు రు ౧.౪.౦

BHAGWAN & Co

Perfumers Guljar House

HyderabadDn

గోలకొండ బుక్ డిపో

౧ రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౫-౦
౨ సంఘోద్ధరణము	౦-౯-౦
౩ పంచముల చరిత్ర	౦-౫-౦
౪ భారతీయ స్త్రీ ధర్మములు	౧-౪-౦

ఈ నాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జీడికంటి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములు ఉచితముగ నివ్వబడును. తపాలు ఖర్చులు వేరు.

కొత్త కమీషను హాలియ్యబడును ... ౩ లక్ష

గోలకొండ బుక్ డిపో

... (పోస్టు) నారు హైదరాబాదు (దక్కన్)

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 ... ఆర్. ... గౌలిగూడ
2 ... గౌరీశంకరవర్మ రెసిడెన్సీబజారు
3 — ... బి పురోహిత్ „
4 ... ... వద్ద ... గౌలిగూడ

గోలకొండ పత్రిక
... బజారు హైదరాబాదు దక్కన్.
సంవత్సరము చందా
రు. ౭-౦-౦
అర్ధ „ ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౪

Printed and Published by C. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy.